

నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## కొమురయ్య గౌడ్‌కు మాజీ ఎమ్మెల్యే గండ్ర నివాళి

కృష్ణకాలనీ, జనవరి 12: బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ యువజన విభాగం అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్ తండ్రి బుర్ర కొమురయ్య గౌడ్ ప్రథమ వర్ధంతిలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, కౌన్సిలర్లు కొత్త హరిబాబు, ముంజం పల్లి మురళీధర్, మంగళపల్లి తిరుపతి, బానోత్ రజితా జుమ్ములాల్, మేకల రజితా మల్లేష్, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, బద్ది సమ్మయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ బుర్ర రమేష్, నాయకులు కట్ల పూర్ణచందర్, బీబీ చారి, శ్రీకాంత్, మహేందర్, సుధాకర్ ఉన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్

## బీఆర్ఎస్ కొత్తపేట గ్రామ కమిటీ ఎన్నిక

చిట్యాల, జనవరి 12 : మండలంలోని కొత్తపేట బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ తెలిపారు. గ్రామ అధ్యక్షుడిగా తిరునహరి వెంకటేశ్వర్లు (బుజ్జన్న), ఉపాధ్యక్షుడిగా జాలిగపు తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా బాసాని ఓదెల, కార్యదర్శిగా బోలావెన రవి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిగురు రాజ్‌కుమార్, యూత్ అధ్యక్షుడిగా చిగురు నరేశ్, యూత్ ప్రధాన కార్యదర్శిగా దొడ్డె నాగార్జున, రైతు కమిటీ అధ్యక్షుడు గంపల నర్సయ్య, బీసీ సెల్ అధ్యక్షుడిగా ఉమ్మనవెన శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సావటి శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డితో కలిసి ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్‌గౌడ్, మడికొండ రవీందర్‌రావు, నాయకులు పిట్ట సురేశ్, దొడ్డె శంకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దామెర రాజు పాల్గొన్నారు.

విద్యార్థి చంటిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ లాలు

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

కాటారం, జనవరి 12 : స్థానిక గిరిజన గురుకులం క్రీడాకారుడు చంటి జాతీయ స్థాయి అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. గత నవంబర్‌లో మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్ షిప్‌లో వరంగల్ జట్టు తరపున చంటి పాల్గొన్నాడు. అక్కడ ప్రతిభ కనబర్చి ఈనెల 10 నుంచి 14 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వరంగల్ ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి దస్తు, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రమేశ్ తెలిపారు. విద్యార్థి ఎంపికపై కళాశాల ప్రిన్సిపాల్ లాలు, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పీడీ మహేందర్, పీఈటీ శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేశ్ అభినందించారు.

మాట్లాడుతున్న సీఐ బండారి కుమార్

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : సీఐ

వెంకటాపురం (నూగూరు)/ వాజేడు, జనవరి 10 : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వెంకటాపురం (నూ) సీఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు, వాజేడు, పేరూరు ఎస్సైలు ఎన్ రాజ్‌కుమార్, గుర్ర కృష్ణప్రసాద్ అన్నారు. ఆదివారం వెంకటాపురం (నూ) మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్, వాజేడు మండలం పెద్దగొల్లగూడెం, పేరూరు పీఎస్ పరిధి టేకులగూడెంలో రోడ్డు భద్రత మాసోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ప్రాముఖ్యత, ఇతర రోడ్డు ప్రయాణ నిబంధనలు వివరించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలు కలిగి ఉండి, ప్రమాదాల నివారణకు సహకరించాలని వాహనదారులకు సూచించారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

ఏటూరునాగారం, జనవరి 12 : వచ్చే నెల 7న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగల చైతన్య యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మడిపల్లి శ్యాంబాబు, వావిలాల స్వామి, వావిలాల సాంబశివరావు, ఎంపెల్లి శంకర్, దేపాక సతీశ్, వావిలాల ఎల్లయ్య, ఎంపెల్లి జాషువా, వావిలాల చందర్‌రావు, అబ్బాస్, మామిడి రాంబాబు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో లబ్ధికోసమే పథకాల అమలు

**ములుగు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ నాగజ్యోతి**

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

తాడ్వాయి, జనవరి 12 : ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలను ఇప్పుడు అమలు చేస్తామని ప్రజలకు ఆశ చూపించి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చూస్తున్నదని జడ్పీ మాజీ చైర్‌పర్సన్, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. మండలంలోని మేడారంలో పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా నాగజ్యోతి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. జనవరి 26 నుంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ప్రజలను మభ్యపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ లబ్ధిపొందేందుకు చూస్తున్నదని ఆరోపించారు. లక్ష కోట్ల పైచిలుకు అప్పులు చేసిన రేవంత్ సర్కార్ ఏం అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో రాక్షస పాలన సాగిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. అనంతరం ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులుగా దండుగుల మల్లయ్య, దిడ్డి మోహన్‌రావు, శ్రీనివాసరెడ్డి, రాజమళి, నరేశ్, జీడి బాబు, కొమరయ్య, నర్సింగరావును ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు రమణయ్య, కాక లింగయ్య, బాబూరావు, బాపురెడ్డి, శివరాజ్, గోపాల్‌రెడ్డి, నర్సింగరావు, రోహిత్, విక్రమ్, సత్యం, బాస్కర్, సమ్మయ్య, రామ్మూర్తి, వసంతరావు, సత్యం, అరుణ, ఇంద్రారెడ్డి, రజినీకర్‌రెడ్డి, రాజు, సాంబశివరావు, పుల్లయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

ఏటూరునాగారం, జనవరి 12 : స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ నిర్మాణ స్థలంలో పీఆర్ఆర్ చారిటీ ట్రస్టు, స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. నూతి భాగ్యమ్మ, బ్యూటీషియన్ ట్రైనింగ్ సెంటర్ ఇన్‌స్ట్రక్టర్ సరిత జడ్జిలుగా వ్యవహరించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ముగ్గులను ఎంపిక చేశారు. మహిళలకు కాంగ్రెస్ యువజన నాయకుడు సూర్య, నిర్వాహకులు మడుగూరి నాగేశ్వర్‌రావు, జడ్జిలు భాగ్యమ్మ, సరిత కన్గ్రాలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్టార్ యూత్, పీఆర్ఆర్ యూనిటీ, చారిటీ ట్రస్టు నిర్వాహకులు మడుగూరి నాగేశ్వర్‌రావు, ముక్కెర భిక్షపతి, వెలకుర్తి లక్ష్మణాచారి, శివాలయం కమిటీ చైర్మన్ ముడుగూరి ప్రసాద్, ముక్కెర లాలయ్య, ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, అప్సర్, అయూబ్ పాల్గొన్నారు.

## ఇసుక డంప్ స్వాధీనం

రేగొండ, జనవరి 12 : మండలకేంద్రంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్ సీజ్ చేసినట్లు ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలకేంద్రంలో ఆదివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుక డంప్ కనిపించడంతో అక్రమమని తేలడంతో సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పథకాల అమలుపై సన్నాహక సమావేశం

గణపురం/ మల్హర్/ కాటారం/ పలిమెల, జనవరి 12 : రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నాలుగు పథకాల అమలుపై మండల స్థాయి సన్నాహక సమావేశం ఆదివారం గణపురం, మల్హర్, కాటారం, పలిమెల మండలాల్లో జరిగింది. గణపురం రైతు వేదిక కార్యాలయంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, ఏపీవో సీహెచ్ రాజు, ఏవో దేశబోయిన ఐలయ్య, పలిమెల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో ప్రకాశ్‌రెడ్డి, కాటారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపికపై చర్చించారు. లబ్ధిదారుల ఎంపికకు మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ, పంచాయతీ, వ్యవసాయ శాఖ అధికారులతో సంయుక్త కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీలు పూర్తి సమాచారాన్ని సేకరించి 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి ముసాయిదా జాబితాను 21 నుంచి 24 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి పరిశీలనకు, అభ్యంతరాలు తెలిపేందుకు అందుబాటులో ఉంచాలన్నారు. ఆయా సమావేశాల్లో గణపురం మండల ప్రత్యేకాధికారి, జిల్లా పశువైద్యాధికారి కుమారస్వామి, ఆర్ఐ రహమత్ పాషా, కాటారం ఏవో పూర్ణిమ, డీటీ రామ్మోహన్, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టీఏలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. మల్హర్ మండలం తాడిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించి సమావేశంలో లబ్ధిదారుల ఎంపికకు టీములు, గ్రామ సభల నిర్వహణకు తేదీలను ఖరారు చేశారు. 21న మండలంలోని అడ్వాలపల్లి, అన్‌సాన్‌పల్లి, చిన్న తూండ్ల, దుబ్బపేట, 22న ఎడ్లపల్లి, కొండంపేట, కొయ్యూరు, 23న ఇప్పలపల్లి, మల్లంపల్లి, మల్లారం, నాచారం, 24న పెద్దతూండ్ల, రుద్రారం, తాడిచెర్ల గ్రామ సభలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామ్‌సుందర్, తహసీల్దార్ రవికుమార్, ఏవో శ్రీజ, ఏపీవో హరీశ్ పాల్గొన్నారు.

గణపురం : సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

# సీఎంఆర్ఎఫ్‌తో పేదల ప్రాణాలకు భరోసా..

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

భూపాలపల్లి రూరల్/ కృష్ణకాలనీ, జనవరి 12 : సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల ప్రాణాలకు భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని మంజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి నియోజవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 119 మందికి రూ.32,65,500 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో కౌన్సిలర్ సజ్జనపు స్వామి – రాధిక దంపతుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై బహుమతులు అందజేశారు. అలాగే సింగరేణి ఫంక్షన్ హాల్‌లో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బిళ్ల రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లాలోని రెడ్డి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో వరదల సమయంలో మోరాంచపల్లి గ్రామంలో 103 కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచామన్నారు. నాయకులు బైరెడ్డి లక్ష్మారెడ్డి, కటంగురి రాంనర్సింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, పాగె మహేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సీహెచ్ రవీందర్ రెడ్డి, కటంగూరి రాజేశ్వర్ రెడ్డి, సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశిధర్‌రెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

రెడ్డి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

## స్నేహితుడికి ఆర్థిక సాయం

భూపాలపల్లి రూరల్, జనవరి 12 : అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి పదో తరగతి మిత్రులు ఆర్థికంగా అండగా నిలిచారు. 13వ వార్డు కాసింపల్లి గ్రామానికి చెందిన పంపు ఆపరేటర్ మోకిడి శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. అప్పటి నుంచి ఇంట్లో ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న జంగేడు పాఠశాల 2002-03 టెన్త్ బ్యాచ్‌కు చెందిన వారు రూ.26,500 ఆదివారం శ్రీనివాస్‌కు అందజేశారు.

శ్రీనివాస్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

ములుగురూరల్ : రక్తదానం మరొకరికి ప్రాణ దానం అని లయన్స్ క్లబ్ బ్యాంకు ఇన్‌చార్జి, వైద్యాధికారి నివేదితరెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకనంద జయంతిని పురస్కరించుకొని ములుగు ప్రభుత్వ దవాఖానలోని బ్లడ్ బ్యాంకులో సేవా భారతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా ములుగు లయన్స్‌క్లబ్ వారు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నివేదితరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి వారికి నూతన జీవితాన్ని అందించిన వారవుతారన్నారు. రక్తదాతలు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానందుడి జయంతి



కృష్ణకాలనీ : వివేకానందుడి చిత్రపటం వద్ద డీవైఎస్‌వో రఘు

కృష్ణకాలనీ/ ములుగు రూరల్/ ఏటూరునాగారం/ గణపురం/ కాటారం, జనవరి 12: యువత సన్మార్గంలో నడుస్తూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అధికారులు, నాయకులు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని జిల్లా యువజన క్రీడల, శాఖ కార్యాలయంలో జాతీయ యువజన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎస్‌వో రఘు జిల్లాలోని క్రీడాకారులతో కలిసి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమములో ఖోఖో ఇండియా కోచ్ శ్రీనివాస్‌రెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీంద్రాచారి పాల్గొన్నారు. ములుగు బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం పాల్గొన్నారు. ఏటూరునాగాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ రేణుక, అధ్యాపకులు వెంకటయ్య, నవీన్, జ్యోతి, ఫాతిమా, సంపత్,రమేశ్, జీవవేణి, శేఖర్ పాల్గొన్నారు. గణపురం, కాటారం మండలాల్లో బీజేపీ మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు పాగె రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## భర్త పెద్ద కర్మ రోజే భార్య మృతి

నర్సయ్య, వీరలక్ష్మి (ఫైల్)

తాడ్వాయి, జనవరి 12 : భర్త నర్సయ్య పెద్ద కర్మ రోజే భార్య వీరలక్ష్మి మృతి చెందిన విషాద ఘటన మండలకేంద్రంలో ఆదివారం జరిగింది. మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బుర్ర నర్సయ్య (80) 11 రోజుల క్రితం మృతిచెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కార్యక్రమాలు నిర్వహించి ఆదివారం పెద్ద కర్మ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామున నర్సయ్య భార్య వీరలక్ష్మి (70) నిద్రలోనే మృతిచెందింది. ఉదయం కుటుంబ సభ్యులు లేపేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతిచెంది ఉన్నట్లు కుమారులు తెలిపారు. కాగా, 10 రోజుల వ్యవధిలో వృద్ధ దంపతులు మృతిడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రెండు మోటర్లతో కొనసాగుతున్న నీటి పంపింగ్

కన్నాయిగూడెం, జనవరి 12 : మండలంలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని మూడు మోటర్లతో గోదావరి నీటి పంపింగ్ కొనసాగుతుండగా ఆదివారం ఒక మోటర్ బంద్ చేశారు. ఫేస్-2,3లోని ఒక్కోమోటర్ ద్వారా రోజుకు 539 క్యూసెక్కుల నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. కాగా, దిగువన ఉన్న సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం 79.40 మీటర్లుగా ఉండేలా గేట్లను ఆపరేట్ చేస్తున్నారు. ఎగువ నుంచి వస్తున్న వరదనీరు 5,800 క్యూసెక్కులకు తగ్గిపోవడంతో బరాజ్ ఒక గేటును మూసివేసి ఒక గేటు ద్వారా 5,261 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు.

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

ములుగురూరల్, జనవరి 12 : స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ కార్యాలయంలో ఆదివారం పార్టీ జోనల్ కమిటీ సమావేశం బండి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించగా ఆయన మాట్లాడారు. ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట తదితర మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు త్వరలో జరుగనున్న స్థానిక ఎన్నికలకు సిద్ధంగా కవాలని కోరారు. సమావేశంలో ముత్యాల రాజు, వడి సారయ్య, బండారి శ్రీనివాస్, ఎండీ నాసర్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎండీ అమ్జద్‌పాషా, ఇంజం కొమురయ్య, జక్కుల ఐలయ్య, ప్రజాసంఘాల నాయకులు కొక్కుల రాజేందర్, తనుగుల రాజు, దాసరి సరోజన, దానం భిక్షపతి, రాంబాబు, రొంటాల రమేశ్, తోట సంపత్, గుర్రం రమేశ్, కొండ కుమార్, బోడ రఘు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం బోల్తా

గోవిందరావుపేట, జనవరి 12 : మండలంలోని పస్రా గుండ్ల వాగు మూల మలుపు వద్ద పత్తిలోడ్‌తో వెళ్తున్న బొలోరో వాహనం బోల్తా పడింది. ఏటూరునాగారం నుంచి వరంగల్ మార్కెట్‌కు పత్తిని తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనలో ఎవరికీ హాని కలుగలేదు. ఇదే ప్రాంతంలో నాలుగు, ఐదు వాహనాలు బోల్తా పడిన విషయం తెలిసిందే. సంబంధిత అధికారులు మూల మలుపు వద్ద సిగ్నల్‌తో కూడిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## యువత సమాజ సేవలో ముందుండాలి

రేగొండ, జనవరి 12 : యువత ఉన్నత విద్యతో పాటు సమాజ సేవలో ముందుండాలని ఎస్సై సందీప్‌కుమార్ అన్నారు. మండలంలోని దమ్మనపేట గ్రామంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలను ఈతరం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆదివారం ఎస్సై సందీప్‌కుమార్, రేగొండ పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో దమ్మనపేట మాజీ సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాసరావు, పిట్ట వెంకటరాంనర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐలి శ్రీధర్‌గౌడ్, గ్రామస్తులు గంజి రజినీకాంత్, పిట్టి దేవేందర్ పాల్గొన్నారు.

## రైతుభరోసా పథకం మార్గదర్శకాలు జారీ

భూపాలపల్లి రూరల్, జనవరి 12 : వ్యవసాయ, సహకార శాఖ రైతు భరోసా పథకం మార్గదర్శకాలను జారీ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. రైతుభరోసా పథకం జనవరి 26 నుంచి అమలు చేయనున్నట్లు చెప్పారు. భూ భారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతు బరోసా సహాయం అందిస్తారన్నారు. ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాదారులు కూడా రైతు భరోసాకు అర్హులని తెలిపారు. ఆర్‌బీఐ నిర్వహించే డీబీటీ పద్ధతిలో రైతుబరోసా సహాయం రైతుల ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు.

## సెల్ ఫోన్ల రికవరీ

భూపాలపల్లి రూరల్, జనవరి 12 : సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో భూపాలపల్లి పోలీసులు తక్కువ సమయంలో సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు సీఐ నరేశ్ కుమార్ తెలిపారు. సెల్ ఫోన్లు పొగొట్టుకొని జగదీశ్వర్, దేవేందర్ ఫిర్యాదు చేయగా రికవరీ చేసి అందించామన్నారు. ప్రజలు తమ సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చన్నారు.

## జిల్లా ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు

భూపాలపల్లి రూరల్, జనవరి 12 : జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదివారం భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్హర్, జనవరి 12 : మండలకేంద్రమైన తాడిచెర్లలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 2004-05లో టెన్త్ చదివిన విద్యార్థులు 20 ఏండ్ల తర్వాత ఒక్కచోట చేరి నాటి తీపి గుర్తులను మననం చేసుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు కృష్ణమాచారి, మధుసూదన్, శ్రీనివాస్, ఏకాంబరం, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్‌లు ఢీకొని ఒకరి పరిస్థితి విషమం

పలిమెల, జనవరి 12 : మండలంలోని పంకెన పీహెచ్‌సీ సమీపంలోని ప్రధాన రహదారిపై ముందుగా వెళ్తున్న బైక్‌ను వెనుక నుంచి మరో బైక్ ఢీకొన్న ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల కథనం ప్రకారం.. పంకెన గ్రామానికి చెందిన బొచ్చు సమ్మయ్య బైక్‌పై పాలంవద్దకు వెళ్తున్నాడు. సర్వాయిపేట నుంచి లెంకలగడ్డ గ్రామం వైపు వస్తున్న మహదేవపూర్ మండలం బెగ్లూర్ గ్రామానికి చెందిన దండెర మహేశ్ వెనుక నుంచి బైక్‌తో ఢీకొన్నాడు. ఈ ఘటనలో సమ్మయ్యకు స్వల్ప గాయాలు కాగా, తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న మహేశ్‌ను మహదేవపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించచారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోరకు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. సమ్మయ్య భూపాలపల్లిని దవాఖానలో చ